21-02-2025
శుక్రవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM

ప్రభాత
# జయభేరి

తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 02 | సంచిక : 157 | పేజీలు : 8 | వెల : 4

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



## దిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణం

2 లో

# మహిళలకు గుడ్ న్యూస్

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకురాలు, **2025** దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మొదటిసారి ఎమ్మెల్యే అయిన రేఖా గుప్తా.. దేశ రాజధానికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో గురువారం మధ్యాహ్నం, రామ్ లీలా మైదాన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె సీఎం బాధ్యతలు చేపట్టారు. దిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగింది. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రివర్గం, ఎన్డీఏ పాలిత వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు.

# సూటిగా.. సుత్తి లేకుండా..



- కాంగ్రెస్‌కు దూరం.. బీజేపీకి దగ్గర..
- ప్రజలకు దగ్గరవ్వాలి..
- భవిష్యత్తు మనదే..
- మన లక్ష్యం అదే..
- ప్రస్తుతం తెలంగాణ రాజకీయం కేసీఆర్ చుట్టూ తిరుగుతోంది. అందుకు కారణం ఫిబ్రవరి 19న తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశం. అవును ఈ సమావేశంలో కేసీఆర్ కారు పార్టీ నేతలకు చాలా అంశాలపై క్లారిటీ ఇచ్చారు. ఇకనుంచి ఏం చేయాలో.. ఎలా ముందుకెళ్లాలో స్పష్టం చేశారు. దీని గురించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

**జయభేరి, హైదరాబాద్ :**

చాలా రోజుల తర్వాత బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ బయటకు వచ్చారు. రావడం రావడమే.. పార్టీకి సంబంధించిన కీలక నాయకులతో ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రస్తుత, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు వంటి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ పార్టీ నాయకులకు పలు అంశాలపై ఫుల్ క్లారిటీ ఇచ్చినట్టు తెలిసింది. అలాగే.. రేవంత్ రెడ్డి గురించి ఆసక్తికరమైన విషయం చెప్పినట్టు తెలిసింది.
ఫిబ్రవరి 19న బుధవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సమావేశం జరిగింది. రాత్రి 7 గంటల వరకు జరిగిన ఈ సమావేశానికి సంబంధించి.. వరంగల్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేతతో 'హిందుస్తాన్ టైమ్స్ తెలుగు' ప్రతినిధి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ నేత కీలకమైన విషయాలు చెప్పారు.

**మన లక్ష్యం అదే..**

'ప్రజలు నమ్మి ఓట్లేస్తే.. కాంగ్రెస్ వారిని మోసం చేసింది. బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పుట్టిందే తెలంగాణ కోసం. కాబట్టి మన పార్టీ నాయకులు బాధ్యతగా వ్యవహరించాలి. మన లక్ష్యం తెలంగాణ ప్రజల బాగుకోసం పనిచేయడమే. ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. ఎక్కడ మాట్లాడినా బాధ్యతాయుతంగా మాట్లాడాలి.

...మిగతాది 2 లో

# మూడు స్థానాల్లో బీజేపీదే గెలుపు



**జయభేరి, హైదరాబాద్ :**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలను బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుస్తారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన అన్నివర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీలకు ఎమ్మెల్సీగా పోటీ చేస్తే ధైర్యం లేదు. అందుకే తెర వెనుక నాటకాలు ఆడుతున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు మూడు డీఏ లను పెండింగ్ పెట్టింది... కాంగ్రెస్ ప్రభుత్వం రెండు డీఏలను పెండింగ్ పెట్టింది. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పరిస్థితి లేదు. కాంగ్రెస్ ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తా అని హామీ ని అమలు చేయడం లేదు. రాహుల్ గాంధీ ,రేవంత్ రెడ్డి డిమాండ్ చేస్తున్న సంవత్సరం పూర్తి రెండు లక్షల ఉద్యోగులు భర్తీ చేసే ఉంటే అశోక్ నగర్ లైబ్రరీ రావాలి. సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ చేయకపోవడంతో పేద విద్యార్థుల బాధ పడుతున్నారు. పేద విద్యార్థులకు ఇస్తాను అన్న విద్య భరోసా కార్డు ఇవ్వలేదు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 317 జీవో తెచ్చి ఉద్యోగస్తులను ఇబ్బంది పెట్టింది.రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన ఏ ఒక హామీ కూడా అమలు చేయడం లేదు. మార్పు పేరుతో అధికారం లో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..ప్రజలకు ఎలాంటి మార్పు రాలేదు.బి ఆర్ ఎస్ పార్టీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ వచ్చింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే దోపిడీ చూశాం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దోపిడీ చూస్తున్నాం.. కనీసం పార్టీ కి కానీ పదవికి రాజీనామా చేయకుండా ఎంపీ పోటీ చేసే దౌర్భాగ్యం పరిస్థితి తెలంగాణలో ఉందని ఎమ్మెల్యే దానం నాగేందర్ ను ఉద్దేశిస్తూ అన్నారు.

## పొంచి ఉన్న మరో మహమ్మారి

2 లో



2 లో

# మిర్చి రైతులను ఆదుకుంటాం..

మిర్చి రైతులను ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. మిర్చి రైతులను ఆదుకునే విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయని తెలిపారు. రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని... నష్టపోకుండా ఏం చేయాలో.. అవన్నీ చేస్తామన్నారు.



# రియల్.. ఢమాల్

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 20:**

హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కొంత కుదుపుకు లోనవుతుంది. కొనేవారు లేక అనేక వెంచర్లు ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. గతంలో వెంచర్ ప్రారంభానికి ముందే అడ్వాన్స్ బుకింగ్ తో మొత్తం అమ్ముడుపోయేవని, ఇప్పుడు ప్రీ బుకింగ్స్ లేకపోగా నిర్మాణాలు కూడా పూర్తయిన ఫ్లాట్లను కొనుగోలు చేసే అవకాశం కనిపించడం లేదని రియల్ ఎస్టేట్ రంగం నిపుణులు చెబుతున్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గిపోయిందా? హైడ్రా దెబ్బకు హడలెత్తిపోయి కొనుగోలు చేయడం లేదా? అన్నది స్పష్టత లేకపోయినా కొనుగోళ్లు తగ్గిపోవడంతో కొందరు బిల్డర్లు బలవన్మరణానికి కూడా పాల్పడుతున్నారు.


...మిగతాది 2 లో

## హైదరాబాద్‌లో ప్రపంచ సుందరి పోటీలపై వివాదం

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 20:**

గతంలో కూడా భారత్‌లో మిస్ వరల్డ్ పోటీలు జరిగాయ్. 1996, 2024లో ముంబై వేదికగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. ఇప్పుడు మూడోసారి మిస్‌వరల్డ్ పోటీలకు ఆతిత్యమిస్తోంది భారత్. అయితే, ఈసారి దుబాయ్‌తో

...మిగతాది 2 లో



మొదటిపేజీ తరువాయి

## మహిళలకు గుడ్ న్యూస్

కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే అజిత్ పవార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రేఖా గుప్తాతో పాటు ఆమె కేబినెట్‌లోని మరో ఆరుగురి చేత ప్రమాణం చేయించారు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా. ఆ ఆరుగురు మంత్రుల పేర్లు.. పార్వేష్ సాహిబ్ సింగ్, ఆశిష్ సూద్, మంజిందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజిత్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ సింగ్. బీజేపీ నుంచి సుష్మా స్వరాజ్, కాంగ్రెస్ నుంచి షీలా దీక్షిత్, ఆప్ నుంచి అతిషి తర్వాత ఢిల్లీ పీఠాన్ని అధిరోహించిన నాలుగో మహిళగా నిలిచారు రేఖా గుప్తా. ఇప్పుడు ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో రేఖ ఒక్కరే మహిళా సీఎం! అంతేకాదు మమతా బెనర్జీ (పశ్చిమ్ బెంగాల్) తర్వాత దేశంలో రెండో ముఖ్యమంత్రిగా రేఖ గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవలే ముగిసిన ఢిల్లీ ఎన్నికల్లో 70 సీట్లకు గానూ బీజేపీ 48 స్థానాల్లో విజయం సాధించింది. అధికార ఆప్ 22 సీట్లకే పరిమితమైంది. మూడు పర్యాయాలు ఢిల్లీ సీఎంగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్ ఈసారి గెలవలేదు!

**మహిళలకు నెలకు రూ. 2,500..**

మరోవైపు, ఢిల్లీ సీఎంగా ప్రమాణం చేయకముందే ప్రజలకు గుడ్ న్యూస్ ఇచ్చారు రేఖా గుప్తా. మహిళా సంవృద్ధి యోజన తొలి విడతలో భాగంగా బీజేపీ హామీ ఇచ్చినట్టు, నెలకు రూ.2500ని మార్చ్ 8లోగా మహిళల బ్యాంక్ ఖాతాల్లో జమన చేస్తామని వెల్లడించారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలను నెరవేర్చడం రాజధానిలోని 48 మంది బీజేపీ ఎమ్మెల్యేలందరి బాధ్యత. మహిళలకు ఆర్థిక సహాయం సహా మా అన్ని హామీలను ఖచ్చితంగా నెరవేరుస్తాం. మార్చి 8 నాటికి మహిళలందరి ఖాతాల్లో 100 శాతం డబ్బులు జమ అవుతాయి," అని రేఖా గుప్తా అన్నారు. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే, మహిళలకు నెలకు రూ. 2100 ఇస్తామని ఆమ్ ఆద్మీ పార్టీ మెనిఫెస్టోలో చెప్పగా.. తాము నెలకు రూ. 2,500 ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. అంతేకాదు, ప్రతి గర్భిణీకి రూ. 21వేలు ఇస్తామని, ఎల్పీజీ సిలిండర్‌పై రూ. 500 సబ్సిడీ ఇస్తామని, హోలీ దీపావళికి ఒక సిలిండర్ ఉచితంగా ఇస్తామని హామీల వర్షం కురుపించింది. ప్రజలు భారీ సీట్లతో గెలిపించడంతో ఈ హామీలను నెరవేర్చే బాధ్యత బీజేపీపై ఉంది.

## మిర్చి రైతులను ఆదుకుంటాం..

మిర్చి రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో మాట్లాడిన ఆయన... మిర్చి రైతుల సమస్యలను కేంద్రం దృష్టి తీసుకెళ్లామని చెప్పారు. ఇదే విషయంపై కేంద్ర మంత్రిని కలిశామని... రైతులను ఏ విధంగా ఆదుకోవాలనే విషయంపై చర్చించామని తెలిపారు. "మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారు. అది కూడా ఐసీఏఆర్ గైడ్ లైన్స్ ప్రకారం ఏపీలోని కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ తీసుకోకుండా ధర నిర్ణయిస్తున్నారు. సాగు ఖర్చులను రియలిస్టిక్ గా లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలి. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరాం. ధరల స్థిరీకరణ కోసం ఏం చేయాలో రాష్ట్ర ప్రభుత్వం తరపు నుండి కూడా ఆలోచిస్తాం" అని సీఎం పేర్కొన్నారు. "ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజకీయం చేయాలి. రైతుల కోసం ఏమి చేయని వాళ్ళు కూడా వచ్చి కబురులు చెప్తున్నారు. మిర్చి రైతులను ఆదుకోవడం కోసం, గత 5 ఏళ్ళలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. 2014,19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో మిర్చి రైతులకు ఇబ్బందులు వస్తే, చరిత్రలో మొదటి సారి ఎవరూ చేయని విధంగా రూ.138 కోట్లు ఇచ్చాం. మళ్ళీ ఈ రోజు కూడా మిర్చి రైతులను ఏ కష్టమొచ్చినా ఆదుకునేది మేమే" అని చంద్రబాబు స్పష్టం చేశారు. "రాష్ట్రంలో రైతులందరికీ నా విన్నపం.. రైతులను ఆదుకోవటం గురించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయి. రైతులకు అన్ని విధాలా అండగా ఉంటాం. రైతులు నష్టపోకుండా ఏం చేయాలో.. అవన్నీ చేస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీనిచ్చారు. పోలవరం ప్రాజెక్టు గురించి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించామని సీఎం చంద్రబాబు తెలిపారు. "2027 లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే నదుల అనుసంధానం గురించి కూడా చర్చించాం. రాష్ట్రంలో జల్‌జీవన్ మిషన్ అమలు గురించి కూడా చర్చించాం. గత వైసీపీ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకాన్ని సరిగా వినియోగించుకోలేదు. ఇంటింటికి కుళాయి ద్వారా మంచినీరు ఇచ్చే పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. మేము కొత్తగా డీపీఆర్ రూపొందించి జల్‌జీవన్ మిషన్ నిధులను వినియోగించుకుంటాం" అని చంద్రబాబు తెలిపారు. "ప్రభుత్వం అవలంభించే తప్పుడు విధానాల వల్ల రాష్ట్రం ఎలా నష్టపోతుందో, గత వైసీపీ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ ని ఎలా నిర్వీర్యం చేసిందో ఒక ఉదాహరణ. చేతకాని పరిపాలన వల్ల వచ్చే సమస్య ఇది. మేము అధికారంలోకి రాగానే 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తిగా వినియోగించుకుంటున్నాం. గత ప్రభుత్వ చేతకానితనం వల్ల పథకాల నిధులు వాడుకోలేదు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు.

## సూటిగా.. సుత్తి లేకుండా..

ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉంది. కాంగ్రెస్, బీజేపీ చేసే రాజకీయాల గురించి మాట్లాడటం అనవసరం. ప్రజా సమస్యలపై స్పందించాలి' అని కేసీఆర్ సూచించినట్టు బీఆర్ఎస్ నేత వివరించారు. 'ప్రస్తుత ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, రాహుల్ గాంధీకి దూరమయ్యారు. బీజేపీ నాయకులకు టచ్‌లోకి వెళ్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ముఖ్యమంత్రిని ఎప్పుడు దించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చూస్తున్నారు. గతంలో వచ్చిన తీర్పులను పరిశీలిస్తే.. ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో మనకు అనుకూలంగా సుప్రీంకోర్టులో తీర్పు రావొచ్చు. ఉప ఎన్నికలు కచ్చితంగా వస్తాయి. కాబట్టి.. ఈ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేలా ప్రణాళిక రూపొందించుకోవాలి' అని కేసీఆర్ స్పష్టం చేసినట్టు సీనియర్ నేత చెప్పారు. 'అసెంబ్లీ ఎన్నికలకు ముందు చాలా రాజకీయ పరిణామాలు జరగొచ్చు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లు కీలకంగా మారబోతున్నాయి. పరిస్థితులను బట్టి మనం కూడా ప్రజలకు దగ్గరవ్వాలి. కార్యకర్తలను కాపాడుకోవాలి. సభ్యత్వ నమోదును అందరూ సీరియస్‌గా తీసుకొని పనిచేయాలి. బాధ్యతాయుతంగా కార్యక్రమాలు చేపట్టాలి. పార్టీ ప్లీనరీని ఘనంగా నిర్వహించుకుందాం. ఇందులో అందరినీ భాగస్వామ్యం చేయాలి' అని కేసీఆర్ ఆదేశించినట్టు ఆ నేత చెప్పారు. 'ఎన్నికల్లో ఓడిపోయాం అని ఎవ్వరూ అధైర్యపడొద్దు. మళ్లీ అధికారం మనదే. అందరికీ న్యాయం చేస్తా. మంచి భవిష్యత్తు ఉంటుంది. పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు అవకాశం ఇచ్చామా అనే ప్రజల్లో జరుగుతోంది. ఎన్నికలకు చాలా సమయం ఉందని రిలాక్స్ కావొద్దు. పక్కా ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ప్రజల్లో ఉండాలి. మనం అధికారంలో ఉన్నప్పుడు పరిస్థితులు ఎలా ఉండేవి.. ఇప్పుడు ఎలా ఉన్నాయనేది ప్రజలకు వివరించాలి. మళ్లీ కచ్చితంగా మనమే అధికారంలోకి వస్తాం' అని కేసీఆర్ వ్యాఖ్యానించినట్టు వరంగల్ జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నేత చెప్పారు.

## రియల్.. ఢమాల్

ఇలా హైదరాబాద్ నగరంలో అనేక వెంచర్లు కొనేవారు లేక వెలవెల బోతున్నాయి. ముందుగా నిర్మాణాలు పూర్తయిన కొన్ని ప్రముఖ సంస్థలు ఆఫర్లు కూడా భారీగానే ప్రకటిస్తున్నాయి. ఇంటీరియర్ ఫ్రీ అంటున్నాయి. మాడ్యులర్ కిచెన్ ఫ్రీగా చేస్తామని చెబుతున్నాయి. పార్కింగ్ ఉచితం అని చెబుతున్నారు. కొన్ని నిర్మాణ సంస్థలయితే రిజిస్ట్రేషన్ ఫీజు లో కూడా రాయితీలను ప్రకటిస్తున్నాయి. అయినా కొనేనాధుడే కరువయ్యారు. మరొకవైపు ఎన్ఆర్ఐలు ఎక్కువగా పెట్టుబడి పెట్టేవారు. అక్కడ ఉండి ఇక్కడ ఆస్తులను కొనుగోలు చేసేవారు. కానీ వారు కూడా హైడ్రా నిబంధనలు ఎంత మేరకు అప్లయ్ అవుతాయో? ఏ బిల్డర్ ను నమ్మాలన్నది తెలియక కొనడం మానేశారు. దీంతో వారి సొంత ఊళ్లలో వ్యవసాయ భూమి కొనుగోలు చేయడానికి మొగ్గు చూపుతున్నారు. ఇక కొనడం కష్టమే మూడు నెలల్లో... మరోవైపు కొత్తగా ఉద్యోగాలు సంపాదించుకుని అమెరికాలో స్థిరపడిన వారు కూడా ఎక్కువ మంది కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చేవారు. అమెరికా వెళ్లి సంపాదన మొదలవ్వగానే హైదరాబాద్ లో సొంత ఇంటిని కొనుగోలు చేయడం ఒక అలవాటుగా మార్చుకునే వారు. కానీ ఇప్పుడు ట్రంప్ రాకతో ఉన్న ఉద్యోగాలు ఊడిపోయే పరిస్థితి వచ్చింది. పార్ట్ టైం ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం కనిపించడం లేదు. దీంతో అటువంటి వారు కూడా కొనుగోలుకు ముందుకు రావడం లేదు. దీంతో హైదరాబాద్‌లో 22శాతం ఇళ్ల అమ్మకాలు పడిపోయాయి. గత మూడు నెలల్లో అమ్ముడు పోయింది కేవల పదహారు వేలు మాత్రమేనట. ఒక్క ఏడాదిలోనే ఐదు వేల యూనిట్లు తగ్గాయని క్రెడాయ్‌సీఆర్‌ఈ మ్యాట్రిక్స్ నివేదిక వెల్లబించింది. కొత్త ప్రాజెక్టుల ప్రారంభం కూడా నిలిచిపోయింది. రిజిస్ట్రేషన్లు కూడా తగ్గడం ఇందుకు నిదర్శనం.

# పొంచి ఉన్న మరో మహమ్మారి


**గులియన్ బారీ సిండ్రోమ్ (జిబిఎస్)... లక్షమందిలో ఒకరిద్దరికి మాత్రమే సోకే ఒక వ్యాధి పేరు ఇది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్, హర్యానాతోపాటు, దక్షిణాది రాష్ట్రాలను ఈ మహమ్మారి వణికిస్తోంది. పాలనా యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తోంది. అంటువ్యాధి కానప్పటికీ, అరుదుగా సోకే వ్యాధే అయినప్పటికీ ఇది సోకితే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉండటంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమై, వ్యాధి నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నాయి.**







కలుషితమైన నీరు, ఆహారం కారణంగా సోకే జిబిఎస్ సాధారణంగా పెద్దవారిపై మాత్రమే ప్రభావం చూపిస్తుంది.అయితే ఇటీవల బయటపడిన కొన్ని కేసులలో పిల్లలకూ ఈ వ్యాధి సోకినట్లు నిర్ధారణ కావడమే ఇప్పుడు కలవరం కలిగించే అంశం. ఢిల్లీలో వంద కేసులు వెలుగు చూడగా, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే 60 మంది ఈ వ్యాధి బారినపడ్డారు. ఒకే రోజు 11 కేసులు వెలుగు చూడటం వెన్నులో వణుకు పుట్టిస్తోంది. యాభై మంది జిబిఎస్ బారినపడ్డారనీ, వీరిలో ఇద్దరు మృతి చెందారని స్వయంగా ఆ రాష్ట్ర వైద్య ఆరోగ్యమంత్రి ప్రకటించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తాజాగా తెలంగాణలోనూ జిబిఎస్ కాలు మోపినట్లు నిర్ధారణ అయింది. సిద్ధిపేట జిల్లాకు చెందిన ఒక మహిళ జిబిఎస్ బారినపడి కన్నుమూయడంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది.ఉదర సంబంధిత వ్యాధులకు కారణమయ్యే కాంపైలోబాక్టర్ జెజునీ అనే బ్యాక్టీరియాయే గులియన్ బారీ సిండ్రోమ్‌కూ కారణమవుతోంది. వైద్య పరిభాషలో ఇది ఒక ఆటో ఇమ్యూన్ వ్యాధి. కలుషిత నీరు, ఆహారంతో ఉదరంలోకి వ్యాధికారక బ్యాక్టీరియా ప్రవేశించి, తన ప్రతాపాన్ని చూపిస్తుంది. విరేచనాలు, కడుపు నొప్పి, నీరసంతో మొదలై, రోగ నిరోధక వ్యవస్థను దెబ్బతీయడం ఈ వ్యాధి ప్రత్యేకత. శరీరంలో ఉండే యాంటీబాడీలు సొంత కణజాలాలపైనే దాడి చేసి, నిర్వీర్యం చేస్తాయి. ఫలితంగా నాడీ వ్యవస్థ పనిచేయక, కండరాలు చచ్చుబడతాయి. సకాలంలో గుర్తించి చికిత్స పొందితే బతికి బయటపడే అవకాశం



> **బ్యాక్టీరియా, వైరల్ ఇన్ ఫెక్షన్ల కారణంగా రోగనిరోధక శక్తి క్షీణించినవారికి జిబిఎస్ త్వరగా సోకుతుందన్న వైద్యుల హెచ్చరికలు నిర్లక్ష్యం చేయడానికి వీలులేదు. గులియన్ బారీ సిండ్రోమ్ ప్రబలడానికి కుంభమేళా కూడా ఒక కారణం కావచ్చునని ఆయా రాష్ట్రప్రభుత్వాలు అనుమానిస్తున్నాయి. కోట్లాది మంది భక్తులు తరలివచ్చి స్నానాలు ఆచరిస్తూ ఉండటంతో నదీ జలాలు కలుషితమై జిబిఎస్ సోకుతోందన్న వైద్యనిపుణుల మాటలను కొట్టిపారేయలేం.**

ఉన్నా, ఆలస్యం జరిగితే రోగిని వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.బ్యాక్టీరియా, వైరల్ ఇన్ ఫెక్షన్ల కారణంగా రోగనిరోధక శక్తి క్షీణించినవారికి జిబిఎస్ త్వరగా సోకుతుందన్న వైద్యుల హెచ్చరికలు నిర్లక్ష్యం చేయడానికి వీలులేదు. గులియన్ బారీ సిండ్రోమ్ ప్రబలడానికి కుంభమేళా కూడా ఒక కారణం కావచ్చునని ఆయా రాష్ట్రప్రభుత్వాలు అనుమానిస్తున్నాయి. కోట్లాది మంది భక్తులు తరలివచ్చి స్నానాలు ఆచరిస్తూ ఉండటంతో నదీ జలాలు కలుషితమై జిబిఎస్ సోకుతోందన్న వైద్యనిపుణుల మాటలను కొట్టిపారేయలేం. మహారాష్ట్ర సరిహద్దుల్లో కర్ణాటకకు చెందిన రెండు గ్రామాల ప్రజలు ఈ వ్యాధికి గురికావడంతో ఆరా తీయగా ఇటీవల తీర్థయాత్రలకు వెళ్లివచ్చిన కొందరు గ్రామస్థులు జిబిఎస్ బారిన పడినట్లు తేలింది. కాబట్టి ప్రయాగ్‌రాజ్ సహా, గంగానదీ తీర ప్రాంతాల్లో జలశుద్ధికి చర్యలు తీసుకోవడం తక్షణావసరం. పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు గులియన్ బారీ సిండ్రోమ్ వ్యాధి గురించి, వ్యాధి లక్షణాల గురించి అవగాహన కలిగించడం మరీ ముఖ్యం. లేనిపక్షంలో విరేచనాలు, నీరసమే కదాని సొంత వైద్యం చేసుకుని ప్రాణాల మీదకు తెచ్చుకునే ప్రమాదం ఉంటుంది. తీర్థయాత్రలకు వెళ్లి స్వస్థలాలకు చేరుకున్నవారు తమలో ఈ వ్యాధి లక్షణాలు గమనిస్తే, తక్షణమే వైద్యులను సంప్రదించడం మేలు. జిబిఎస్‌కు చికిత్స ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడం గమనార్హం.ఈ వ్యాధికి వినియోగించే ఇమ్యునో గ్లోబ్యులిన్ ఇంజెక్షన్ల ఖరీదు 30 వేల రూపాయల పైమాటే. పైగా ఈ ఇంజెక్షన్లను రోజుకు మూడు చొప్పున ఇవ్వవలసి ఉంటుంది. పేద ప్రజానీకం ఇంతటి ఖర్చును భరించే పరిస్థితి ఉండదు కాబట్టి ప్రభుత్వాలు ముందుకు వచ్చి, ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు, ఇంజెక్షన్లు నిల్వ ఉండేలా చూడాలి. మొక్కై వంగనిది మానై వంగదంటారు. ఇప్పుడిప్పుడే దేశమంతటా వ్యాపిస్తూ, తన ప్రతాపాన్ని చూపిస్తున్న ఈ మహమ్మారి వ్యాధి కోరలు పెరికివేసేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఒక్కతాటిపైకి వచ్చి, యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోకపోతే, కరోనా మాదిరిగా ఇది కూడా ప్రజల ప్రాణాలను పెద్ద సంఖ్యలో కబళించే ప్రమాదం ఉంటుంది. తస్మాత్ జాగ్రత్త!

# ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

- ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు

**జయభేరి, హైదరాబాద్ ఫిబ్రవరి 20 :** ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళ్లు నములుతున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే... కాంగ్రెస్ నీళ్లు నములుతోంది. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదు. తాత్కాలిక వాటా అయినా 512 టీఎంసీలకు మించి 657 టీఎంసీలు తీసుకుపోయింది. 25 రోజుల్లోనే 65 టీఎంసీల నీటిని తరలించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.



**తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది... ఇప్పటికైనా కళ్లు తెరవాలి..**

నాగార్జునసాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు... కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది... ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది... ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది... ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు.

**నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం..**

యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడండి. కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, ఢిల్లీలో ధర్నా చేద్దాం... మేమూ వస్తాం. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలి. నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది కాబట్టే... ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

నీటిని తరలించుకుపోతుంటే శిలావిగ్రహాల్లా చూస్తున్నారు.. బీఆర్ఎస్ ప్రభుత్వం లేనందువల్ల, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉన్నందువల్ల నీటిని తరలించుకునేందుకు చంద్రబాబుకు సులువు అయింది. ఇష్టం వచ్చినట్లు జలదోపిడీ జరుగుతోంది, ప్రశ్నించాల్సిన ముఖ్యమంత్రి పరోక్షంగా సహకరిస్తున్నారు. ఈ ఏడాది ఇవాళ్టి వరకు కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదు. కృష్ణా బోర్డు కేంద్రం నియంత్రణలో ఉందా... ఏపీ నియంత్రణలో ఉందా... అన్న అనుమానం కలుగుతోంది. కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. నీటిని తరలించుకుపోతుంటే శిలావిగ్రహాల్లా చూస్తున్నారు. అవసరమైతే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు ఉండి ఏం లాభం? కేంద్ర మంత్రిగా ఉండి నీళ్ళు తెస్తారా... చంద్రబాబుకు వత్తాసు పలుకుతారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

**గురు దక్షిణ చెల్లించుకుంటున్నారేమో?**

ప్రధాని, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఇంటి ముందు ధర్నా చేద్దాం. రాష్ట్రం కోసం ఉపయోగపడని పదవులు ఎందుకు? సందర్భాన్ని బట్టి స్పందించాలి. నాగార్జున సాగర్ నుంచి సీఆర్పీఎఫ్ బలగాలు ఉపసంహరించాలి, లేదంటే శ్రీశైలంలో కూడా పెట్టాలి. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి చేత కావడం లేదు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ చూపి తెలంగాణ ప్రయోజనాలు కాపాడేలా చూడాలి. ప్రాజెక్టులకు అనుమతులు తేవడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది. 15 నెలలు అయినా ప్రాజెక్టులకు అనుమతులు తేవాల్సింది... డీపీఆర్‌లు వెనక్కు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఉద్దేశపూర్వకంగా మేడిగడ్డను పండబెట్టారు, ఆర్నెళ్లలో మరమ్మత్తులు పూర్తిచేసే అవకాశం ఉన్నా చేయడం లేదు. ఏపీ యథేచ్ఛగా నీరు తీసుకుపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రాన్ని కోరడం కాదు... ఇప్పుడు పోతున్న నీటి గురించి మాట్లాడాలి, కేంద్ర మంత్రి ఇంటి ముందు ధర్నా చేస్తే బాగుంటుంది. కేసీఆర్ ప్రతినిత్యం సమీక్ష చేసేవారు... ఇప్పుడు సీఎం, మంత్రి కనీసం పట్టించుకోవడం లేదు. గత పాలకుల పుణ్యం కారణంగానే తెలంగాణకు 299 టీఎంసీల తాత్కాలిక కేటాయింపు జరిగింది. తెలంగాణకు 575 టీఎంసీల నీరు తెచ్చుకునేందుకు సెక్షన్ 3 దోహదపడుతుంది. కేవలం నిర్లక్ష్యం, వైఫల్యం, లొంగిపోయిన కారణంగానే నీటి దోపిడి. రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మధ్య పరోక్ష సంబంధం... గురుదక్షిణ చెల్లించుకుంటున్నారేమో? రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేయాలి, మేమూ కలిసి వస్తాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.



## హైదరాబాద్‌లో ప్రపంచ సుందరి పోటీలపై వివాదం

పోటీపడి మరీ అవకాశం దక్కించుకుంది తెలంగాణ. తెలంగాణ వేదికగా 72వ మిస్‌వరల్డ్ పోటీలను నిర్వహించనుండటం చాలా ఆనందంగా ఉందన్నారు తెలంగాణ పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్. హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయంగా ఉన్న గుర్తింపు.. చారిత్రక, ప్రత్యేక గ్రామీణ నేపథ్యంతోనే హైదరాబాద్‌కి ఈ అవకాశం దక్కిందన్నారు 8 నుంచి 9 ఈవెంట్స్‌గా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహిస్తారు. తెలంగాణ పర్యాటకశాఖతో కలిసి ప్రపంచ సుందరి పోటీలను నిర్వహిస్తోంది మిస్‌వరల్డ్ సంస్థ. ఈ పోటీల కోసం 10 వేదికలను పరిశీలిస్తున్నారు. ప్రారంభ ముగింపు వేడుకలు, గ్రాండ్ ఫినాలేను హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. అయితే, మిగతా ఈవెంట్స్ కోసం రామప్ప, యాదాద్రి, లక్నవరం, అనంతగిరి వంటి ప్రాంతాలు ఉండటం వివాదాస్పదమవుతోంది. ఆధ్యాత్మిక కేంద్రాల్లో అందాల పోటీలను ఎలా నిర్వహిస్తారంటోంది వీహెచ్‌పీ.బికినీలతో అందాలు ఆరబోసే విదేశీ విష సంస్కృతి తమకొద్దు అంటున్నారు VHP జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్. రామప్ప, యాదాద్రి, అనంతగిరి లాంటి ఆధ్యాత్మిక కేంద్రాల్లో ఇలాంటి వికృత పోటీలకు అనుమతి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలకు ఇచ్చిన అనుమతిని ప్రభుత్వం రద్దు చేయాలని.. లేదంటే అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. VHP జాతీయ అధికార ప్రతినిధి శశిధర్‌కేవలం, ప్రపంచ సుందరి పోటీలను నిర్వహించడమే కాదు.. తెలంగాణలో పర్యాటకాన్ని ఎంకరేజ్ చేయడం, పేదరిక నిర్మూలన కోసం కూడా పనిచేయనుంది మిస్‌వరల్డ్ సంస్థ. ఎంతో శ్రమించి ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణకు తీసుకొస్తున్నట్టు చెప్పింది ఆ సంస్థ.

# కేంద్ర బడ్జెట్ పతులను దగ్ధం




జయభేరి, పరవాడ :

రాష్ట్రానికి మొండి చేయి చూపిన బడ్జెట్ కి నిరసన గా గురువారం పరవాడ సినిమాలు జంక్షన్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి. సత్యనారాయణ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలను అడియాసలు చేస్తుందని ఆయన అన్నారు. కేంద్ర బిజెపి మరోసారి చేసిన ఈ ద్రోహానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు నిరసన వ్యక్తం చేయాలని గని శెట్టి ప్రజలకు పిలుపునిచ్చారు. బడ్జెట్లో ఏపీకి కేంద్రం మళ్లీ మొండి చేయి చూపించిందని అన్నారు. ఉపాధి హామీ కి గత బడ్జెట్లో రూ 86 వేల కోట్లు ఇచ్చారు సవరించిన దాంట్లో 86 వేల కోట్లు ఇప్పుడు కూడా 86 వేల కోట్లు రూపాయలు. ఐదు శాతం పెంచాలంటే సుమారు 90 వేల కోట్లు కేటాయిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయి. కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఉపాధి హామీ అంటే ఏంటి మోడీ దృష్టిలో ఉపాధి అంటే అంబానీ అతని కార్పొరేట్ సంస్థలకు ఉపాధి కల్పించడం ఇది దుర్మార్గమైన చర్య అని గనిశెట్టి అన్నారు. ప్రత్యేక హోదా, వెనకబడ్డ ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ వంటి విభజన హామీలను పక్కన పెట్టింది అని అన్నారు. విభజన చట్ట ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యా సంస్థకు కేటాయింపులు చేయలేదు. విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిబుల్ ఐటీ, ఐ ఎస్ సి ఆర్, గిరిజన యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, దుగ్గరాజుపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణా నిధులు ఊసే లేదు. రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచ బ్యాంకు రుణాన్ని పదేపదే ప్రస్తావించారు తప్ప కొత్తగా కేటాయింపులు లేదని గనిశెట్టి తెలిపారు. గత బడ్జెట్లో రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం జిల్లాలను వెనకబడిన ప్రాంతాలుగా గుర్తించిన ఒక్క పైసా ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్ లో వాటి ఊసు కూడా లేదు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులను సూచన ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని పార్టీల ఎంపీలు కేంద్రాన్ని నిలదీయాలని అన్నారు. ఈ దగాకూరు బడ్జెట్ను రాష్ట్ర ప్రజలు వ్యతిరేకించాలన్నారు. మరోవైపు వైజాగ్ స్టీల్ ప్లాంటకు గత ఏడాది రూ 8622, బడ్జెట్లో కోట్లు కేటాయిస్తే ప్రస్తుత బడ్జెట్లో రూ 3295 కోట్లు కేటాయించింది. అంటే గత ఏడాది కంటే బడ్జెట్లో రూ 5327 కోట్లు తగ్గించింది. ఆర్భాటంగా ప్రకటించిన రూ 11400 కోట్ల ప్యాకేజీ ప్రస్తావన లేదు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల గురించి మాట్లాడకపోవడం మోసం చేయడమే. ఆంధ్రప్రదేశ్ కి కేంద్ర ప్రభుత్వం చేసిన ద్రోహం పై ప్రజలు నిరసన వ్యక్తం చేయాలని గని శెట్టి పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో కే నాయుడు, బి లచ్చి బాబు, కే అప్పారావు, జి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## తోటి కార్మికుడికి అండగా..

జయభేరి, జగదేవపూర్, ఫిబ్రవరి 20 :

తోటి కార్మికుడి కూతురు వివాహానికి ఆర్థిక సహాయం చేసి విలువను చాటుకున్నారు హమాలి సంఘం సభ్యులు... వివరాల్లోకెళ్తే జగదేవ్పూర్ మండలం రాయరం గ్రామానికి చెందిన మల్లేష్ హమాలి పనిచేస్తుంటాడు. తన కూతురు వివాహం అని తెలిసి తోటి హమాలీలు ఆర్థిక సాయం చేసి తనకు తోడుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, బుడిగి కనకయ్య, నర్సింలు, బుడిగ స్వామి, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గానికి తీరనిలోటు

- సంతాపం వ్యక్తం చేసిన
- జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కృష్ణపురం లక్ష్మణ్, నియోజకవర్గ ఎఐటియుసి కార్యదర్శి శివలింగ కృష్ణ



జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 20 :

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కంకులు అమ్ముకునే కార్మికుడు భేదరమైన లక్ష్మీ నర్సింలు అకాల మరణం కార్మిక వర్గానికి తీరని లోటని జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణపురం లక్ష్మణ్ సంతాపం వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గం కార్యదర్శి శివలింగ కృష్ణ కార్మికులతో కలిసి ఏఐటీయూసీ జెండా కప్పి పూలమాల వేసి వారి కుటుంబానికి కంకుల కార్మిక సంఘం ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఏఐటీయూసీ కార్మిక సంఘం వారి కుటుంబనికి ఎల్లవేళలా అండగ ఉంటదని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కంకుల కార్మికులు రొట్టెల మల్లేశం శంకరయ్య శ్రీకాంతు పూదరిమల్లేశం తదితరులు పాల్గొనారు.

# విద్యార్థి దశ కీలకం

## గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి

- అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మొద్దు
- సోషల్ మీడియా కు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిది



జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 20 :

చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు. డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు, కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. నూతన చట్టాలతో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది. నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మరియు బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళలు, పిల్లలు ఎవరితోటైనా హింసకు ఎవరైనా హేళనంగా మాట్లాడిన మౌనం వీడి తల్లిదండ్రులకు కానీ స్నేహితులకు కానీ చెప్పుకోవాలని సూచించారు లేనిపక్షంలో డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. పిల్లలు మహిళలు ఏమైనా సమస్యలు ఇంట్లో కానీ బయట కానీ ఎదుర్కొంటే వెంటనే షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435, సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరారం ఎస్సై కర్ణాకర్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ భాస్కర్ రావు, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళ కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్, భరోసా సెంటర్ సిబ్బంది హరిత, సౌమ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ




జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 20 :

గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామంలో నూతనగా ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని శివాజీ జయంతి సందర్భంగా శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహం ఘనంగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదస్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, మాజీ జెడ్పిటిసి పంగ మల్లేశం, మాజీ, తాజా సర్పంచ్, శిల్ప అశోక్, మాజీ పిట్ల రాములు, అనంతరావుపల్లి మాజీ సర్పంచ్ కొమురయ్య, రాగట్లపల్లె పాండు హనుమంత్ రెడ్డి , గజ్వేల్ హైందవ సోదరులు, అంజయ్య శర్మ పంతులు కొబ్బరికాయలు కొట్టి పులదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్య అతిథులుగా వచ్చిన వారికి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ యొక్క శ్లోకాన్ని పఠిస్తూ జై శివాజీ మహారాజ్ అన్నారు మరాఠా యోధులు, కోట్లాదిమంది భారతీయుల ఆరాధ్య దైవంగా నిలిచిన ఆయన అన్ని వర్గాలను ప్రేమించినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా మొగలుల రాజ్యంపై దండెత్తిన శివాజీ తన ముఖ్య అనుచరులుగా, ప్రధాన పదవుల్లో ముస్లింలనే నియమించుకోవడం ప్రత్యేకతగా నిలుస్తుందని తెలిపారు. చత్రపతి శివాజీ అన్నివర్గాల ఆరాధ్య దైవంగా నిలుస్తూ హిందూ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తం జేసినట్లు చెప్పారు. భారతీయులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో యువత నడవాలని ఆకాంక్షించారు ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ శత్రువుల గుండెల్లో నిద్రించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివాజీ యూత్ అసోసియేషన్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు, చత్రపతి శివాజీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు శివాజీ యూత్ అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు.

## చౌదరిపల్లి లో ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ



జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 20 :

సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం చౌదరిపల్లి గ్రామంలో నూతనగా ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని శివాజీ జయంతి సందర్భంగా శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహం ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో చౌదరిపల్లిలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయం అని యువతకు స్ఫూర్తి శివాజీ మహారాజ్ అని అన్నారు, అనంతరం విగ్రహ ఏర్పాటుకు సహకరించిన వారికి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో చిరు సన్మానం చేశారు,

ఈ కార్యక్రమంలో, హైందవ సోదరులు, భజరంగ్ దళ్ సభ్యులు, అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు, పోలీసులు, శివాజీ అభిమానులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్ సాయిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి ర్యాలీ

- ముఖ్య అతిథిగా మాజి మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొన్నారు

జయభేరి, మేడిపల్లి :

శంషాబాద్ సాయిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి ర్యాలీ బుధవారం నిర్వహించారు. బుద్ధానగర్ కాలనీలోదాదాపు 300 వందల మందితో ఘనంగా ర్యాలి నిర్వహించారు ర్యాలీలో జై శివాజీ వీర భవాని అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రాజ, రంజిత్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీకి చెందిన ఓ.షణ్ముక్ అనే

- నిరుపేద అనారోగ్య బాధితునికి 2లక్షల ఎల్ఓసి



జయభేరి, కాప్రా :

మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీకి చెందిన ఓ.షణ్ముక్ అనే నిరుపేద అనారోగ్య బాధితునికి సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 2లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పి.ప్రభాకర్ రెడ్డి, జెట్టా కిషోర్, నేమురి మహేష్ గౌడ్, నిరంజన్ చారి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలు పట్ల అవగాహన



జయభేరి, పరవాడ:

పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరవాడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. కృష్ణారావు గంజాయి, ఇతర డ్రగ్స్ వలన కలిగే నష్టాలు గురించి సైబర్ నేరాలు పట్ల అవగాహనా కలిగించడం జరిగింది, ట్రాఫిక్ రూల్స్ మైనియర్ డ్రైవింగ్ పట్ల అవగాహన కల్పిస్తూ అమ్మాయిలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించండి

- ప్రతి ఓటరును ఇంటి, ఇంటికి వెల్లి కలవాలి
- నిరంతరం సమీక్ష, సమన్వయంతో పని చేయండి
- ఇల్లంతకుంట జమ్మికుంట- కో-ఆర్డినేటర్ సమీక్ష సమావేశంలో పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి పిలుపు



జయభేరి, పరకాల, ఫిబ్రవరి 20:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని, దానికి గ్రామాల కోఆర్డినేటర్ లు సమిష్టిగా, సమన్వయంతో పని చేయాలని పరకాల ఎమ్మెల్యే, హుజురాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఇళ్ళందకుంట, జమ్మికుంట మండల కోఆర్డినేటర్ ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టభద్రుల హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి ఓటరును నేరుగా ఇంటికి వెళ్లి కలవాలని, పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని, పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో నరేందేర్ రెడ్డి గట్టిగా కొట్లాడతారని అన్నారు. అలాగే 50 ఓటర్స్ కి ఒకరు ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకొని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి అన్నారు. ప్రచారం చేసే సమయంలో వారి సమస్యలు తెలుసుకోవాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.



## మృతుని కుటుంబానికి అండగా నందన్

జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 20 :

వర్గల్ మండలం జబ్బాపూర్ గ్రామంలో నిన్న జరిగిన శివాజీ జయంతి సందర్భంగా ప్రమాదవశాత్తు జరిగిన కరెంట్ షాట్ వల్ల యువకుడు మృతి చెందిన లింగ ప్రశాంత్ కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు నందన్ గౌడ్ ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు పరామర్శించారు. అనంతరం వారి సహకారంతో బుధవారం మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. అలాగే ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## చౌదర్ పల్లి గ్రామాన్ని సందర్శించిన ఎస్ఐ కరుణాకర్ రెడ్డి




జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 20 :

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు.ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని తెలిపారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు అని ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు.గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

## జిల్లా స్థాయి మహిళా కోలాటం విజేతలకు బహుమతి ప్రధానం



జయభేరి, పరవాడ:

పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామంలో శ్రీరామచంద్రమ్మ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి మహిళా కోలాటం ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన కోలాటం పోటీల్లో మొత్తం 18 బృందాలు పాల్గొనగా అందులో జాజులవానిపాలెం గ్రామానికి చెందిన జట్టుకి మొదటి బహుమతిగా 12000, వాడచీపురుపల్లి బృందాన్నికి రెండవ బహుమతి 10000, మూడవ బహుమతి ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన శ్రీశ్రీశ్రీ నవదుర్గ కోలాటం బృందాన్నికి 8000 అందజేసినారు. గెలుపొందిన విద్యార్థులు శ్రీ నవదుర్గ కోలాటం బృందం మాస్టర్ సూరాడ రాము చేతులమీదుగా వైస్ ప్రెసిడెంట్ కూండ్రపు శ్రీను బహుమతులు జ్ఞాపికలు అందజేశారు.

## రోడ్డు భద్రతా నిబంధనలు పాటించండి...

- రోడ్డు ప్రమాదాలు నివారించండి
- మండల ఆటో యూనియన్లతో పరవాడ పోలీస్ శాఖ ప్రత్యేక అవగహన కార్యక్రమం



జయభేరి, పరవాడ:

పరవాడ మండల పోలీస్ శాఖ వారు మండలంలో ఆటో యూనియన్ వారితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు భద్రత గురించి అవగహన కల్పిస్తూ వివరించారు.ఈ కార్యక్రమంలో పరవాడ సీఐ మల్లికార్జునరావు మరియు స్టేషన్ ఎస్ఐలు కృష్ణారావు,మహాలక్ష్మి పాల్గొన్నారు. లంకెలపాలెం, వెన్నెలపాలెం,పరవాడ, వాడ చీపురుపల్లి మరియు ముత్యాలమ్మపాలెం గ్రామాలలో ఆటో యూనియన్స్ తో సమావేశం ఏర్పాటు చేసి ఆటో లో ఎక్సట్రా పాసెంజర్స్ తో నడపారాదనీ, ఓవర్ స్పీడ్ , డ్రంకెన్ అండ్ డ్రైవ్ తో ఆటోలు నడపరాదని ఇన్సూరెన్సు, డ్రైవిన్స్ లైన్స్, అన్నీ రికార్డ్స్ తప్పనిసరిగా కలిగివుండాలని హేచ్చరిచారు గంజాయి మరియు ఇతర అసాంగిక కార్యకలాపాలపై పోలీస్ స్టేషన్కి సమాచారం ఇవ్వాలని, అలాగే ట్రాఫిక్ రెగ్యులేషన్ కు ఇబ్బంది కలగకుండా చూడాలని, ఆటో లో రోడ్ మధ్యలో అపరాదని తెలియజేసారు ఈ కార్యక్రమంలో మండల నుంచి సుమారుగా 200 మంది ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు.



# నాగబాబు కోసం బీజేపీ డ్రాప్

జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 20:



ఏపీ నుంచి రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామా ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు పదవులను సైతం వదులుకున్నారు. మరో మూడున్నర ఏళ్ల రాజ్యసభ పదవికి సైతం రాజీనామా చేశారు. అయితే ఆయన రాజీనామాతో ఏపీ నుంచి ఒక రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. కచ్చితంగా ఈ రాజ్యసభ సీటు కూటమికి దక్కుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కేవలం 11 మంది ఎమ్మెల్యేలు ఉండడంతో.. కూటమికి, ప్రధానంగా తెలుగుదేశం పార్టీ ఈ సీటు కైవసం చేసుకునే అవకాశం ఉంది. అయితే ఇప్పుడు ఈ పదవి తమ పార్టీకి కావాలని.. మూడు పార్టీల నేతలు కోరుకుంటున్నారు.

అయితే ఈసారి జనసేనకు చాన్స్ ఇస్తారని తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్యలు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇందులో మస్తాన్ రావు తో పాటు మోపిదేవి వెంకటరమణ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆర్ కృష్ణయ్య బిజెపికి మద్దతు ప్రకటించారు. దీంతో ఖాళీ అయిన మూడు స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీచేసింది. అయితే తొలుత కూటమిలోని మూడు పార్టీలు మూడు పదవులను సర్దుకుంటాయని అంతా భావించారు. కానీ తెలుగుదేశం పార్టీ రెండు రాజ్యసభ సీట్లు దక్కించుకోగా.. బిజెపి ఒకటి తీసుకుంది. జనసేనకు చాన్స్ లేకుండా పోయింది. టిడిపి నుంచి బీదా మస్తాన్ రావు తో పాటు సానా సతీష్ కు పదవి దక్కింది. బిజెపి నుంచి ఆర్ కృష్ణయ్య తిరిగి ఎన్నికయ్యారు. అయితే చివరి వరకు జనసేన నేత, మెగా బ్రదర్ నాగబాబు పేరు ప్రముఖంగా వినిపించింది. కానీ జనసేనకు చాన్స్ లేకుండా పోయింది.అయితే సమీకరణలో భాగంగా నాగబాబుక అవకాశం లేకుండా పోయిందని.. ఆయనను ఏపీ క్యాబినెట్లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు.

మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాగబాబుకు చాన్స్ ఇచ్చి.. తరువాత క్యాబినెట్ లోకి తీసుకుంటారని అంతా భావించారు. కానీ ఇప్పుడు పూర్తిగా సీన్ మారిపోయింది. నాగబాబుకు రాజ్యసభకు పంపిస్తారని తెలుస్తోంది. మారిన పరిస్థితుల నేపథ్యంలో నాగబాబు రాజ్యసభకు పంపి.. ఏపీలో మరో బిజెపి నేతకు మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రచారం ప్రారంభం అయింది.వాస్తవానికి ఏపీ మంత్రి కంటే రాజ్యసభకు వెళ్లాలన్నది నాగబాబు అభిప్రాయం. తొలినుంచి పెద్దల సభకు వెళ్లాలని నాగబాబు భావిస్తున్నారు. అయితే ఇప్పుడు ఏపీ బీజేపీలో మరొకరికి మంత్రి పదవి ఖాయం అయినట్లు ప్రచారం నడుస్తోంది. ఈ ఎన్నికల్లో బిజెపి 8 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించింది. ఆ పార్టీకి చెందిన సత్య కుమార్ యాదవ్ మంత్రి అయ్యారు. అయితే మంత్రివర్గంలో ఒక పదవి ఖాళీగా ఉంది. నాగబాబు కోసమే ఆ పదవి అంటూ ఇప్పటివరకు అంతా భావించారు. అయితే విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని బిజెపి నేతతో భర్తీ చేస్తారని అనుకున్నారు. కానీ ఇప్పటివరకు రాష్ట్ర మంత్రివర్గంలో ఉంటారనుకున్న నాగబాబు.. రాజ్యసభకు వెళితే.. రాష్ట్ర మంత్రిగా బిజెపి నేతకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. మొత్తానికి అయితే నాగబాబు కోసం బిజెపి డ్రాప్ అయ్యిందన్నమాట.

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబన్నీ పరామర్శించిన మాదాసు శ్రీను

- పరామర్శిస్తున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్

జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 20 :



గజ్వేల్ మండలంలోని కోమటి బండ గ్రామనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఉబ్బని ప్రభాకర్ తండ్రి ఉబ్బని నర్సయ్య అకస్మాత్తుగా మృతి చెందడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ బుధవారం ప్యాక్స్ చైర్మన్ జే వెంకటేష్ గౌడ్ తో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల పలు అనారోగ్య సమస్యలు సంభవించి మృత్యువాత పడటం పట్ల సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో వారికి ధైర్యము చెప్పడం జరిగింది. పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని వారు పార్టీకి చేసిన సేవను గుర్తు చేయడం జరిగింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బారస మండల మాజీ వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శేఖర్, గ్రామా పార్టీ అధ్యక్షుడు భాస్కర్, దుర్గ రెడ్డి, మరియు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## తునికి ఖాల్సాలో స్వయం పరిపాలన దినోత్సవం



- విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారడం పలువురిని ఆకట్టుకుంది

జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 20 :

జెడ్పిహెచ్ఎస్ తుంకి ఖాల్సా స్కూల్ లో బుధవారం పదో తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు, డీఈవోగా, డివై డిఈఓ, హెచ్ఎంగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠశాలను బోధించారు. డీఈవో గా కొమ్ము శ్రీ చైతన్య, డివై డీఈవో గా కళ్యాణ్ గా పాఠశాలను సందర్శించి పరిశీలించడం, తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. అలాగే పాఠశాల హెచ్ఎంగా ప్రవళిక తో పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. పాఠశాల హెచ్ఎం విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి
- కార్యకర్తలకు దిశా నిర్దేశం
- పట్టభద్రుల మద్దతు కాంగ్రెస్ కే

జయభేరి, పరకాల, ఫిబ్రవరి 20:



పట్టబద్రుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉందని, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని పరకాల శాసనసభ్యులు, హుజురాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్స్ గ్రామ ఇన్చార్జిల, ముఖ్య నాయకులు సమీక్ష సమావేశం కమలాపురం మండలం గూడూరు గ్రామం లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి పరకాల శాసనసభ్యులు, పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇన్చార్జ్ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి గెలుపునకై కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అలాగే 50 ఓటర్స్ కి ఒకరు ఇన్చార్జి గా బాధ్యతలు తీసుకొని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు నాకు కృషి చేయాలి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటికే 55వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేసిందని, పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను పట్టించుకోలేదన్నారు.





## చిక్కుల్లో మొనాలిసా

జయభేరి, ముంబై, ఫిబ్రవరి 20:

యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా జరుగుతోంది. ఈ కుంభమేళాకు వచ్చిన చాలామంది సామాన్యులు ఓవర్‌నైట్‌లోనే వైరల్‌గా మారారు. అలా వచ్చి సెలబ్రిటీగా మారిపోయింది మోనాలిసా. కుంభమేళాలో పూసల దండలు అమ్ముకునేందుకు వచ్చిన మోనాలిసా ఒక్కసారిగా నెట్టింట వైరల్ అయిపోయింది. ఈ నీలికళ్ల సుందరి ఓవర్ నైట్‌లోని సోషల్ మీడియా క్వీన్‌గా మారింది. ఆమె ఫోటోలు, వీడియోలు నెట్టింట తెగ చక్కర్లు కొట్టాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈమె రిస్క్‌లో పడ్డట్టు వార్తలు వస్తున్నాయి. కుంభమేళా మోనాలిసాను చూసిన డైరెక్టర్ సనోజ్ మిశ్రా ఆమె ఇంటికి వచ్చి సినిమా ఆఫర్ ఇచ్చారు. 'ది డైరీ ఆఫ్ మణిపూర్' పేరుతో ఓ సినిమా చేస్తున్నానని.. అందులో కుంభమేళా మోనాలిసా హీరోయిన్‌గా నటిస్తోందని తెలిపాడు. ఈ తరుణంలో ఆమె న్యూ లుక్‌లో దిగిన ఫోటోలు బయటకు వచ్చాయి. తాజాగా మోనాలిసా ఓ బ్రాండ్ ప్రమోషనల్ ఈవెంట్‌కు హాజరయ్యింది. తాజాగా నిర్మాత జితేంద్ర నారాయణ్ మోనాలిసా రిస్క్‌లో ఉన్నట్టు చెప్పాడు. మోనాలిసా దర్శకుడు సనోజ్ మిశ్రా ట్రాప్‌లో పడిందని ఆరోపించాడు. అతడి దగ్గర సినిమాను నిర్మించేందుకు సరిపడా డబ్బులు లేవని, ఫేమ్ కోసమే మోనాలిసాను తిప్పుకుంటున్నాడని ఘాటైన వ్యాఖ్యలు చేశాడు. ఇక తాజాగా వీటిపై మోనాలిసా క్లారిటీ ఇచ్చింది. సనోజ్ మిశ్రాపై వస్తున్నా వార్తల్లో నిజం లేదని.. అవన్నీ వట్టి పుకార్లేనని కొట్టిపారేసింది. తానెవ్వరి ట్రాప్‌లో పడలేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం తను మధ్యప్రదేశ్‌లోని యాక్టింగ్ స్కూల్‌లో నటన నేర్చుకుంటున్నానని.. తనతో తన కుటుంబం కూడా ఉందని స్పష్టం చేసింది. సనోజ్ ఎప్పుడూ తనను కూతురులా చూసుకుంటారని.. ఆయన చాలా మంచి మనిషి అని చెప్పుకొచ్చింది కుంభమేళా మోనాలిసా.

## ఒకరితో ప్రేమ.. మరొకరితో పెళ్లి

- పోలీస్ కానిస్టేబుల్ భాగోతం
- ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి మౌన పోరాటం

జయభేరి, సూర్యాపేట :

మూడేళ్లుగా.. తనను ప్రేమించనని తాను లేకుంటే జీవించలేనని మాయమాటలు చెప్పాడు. ప్రేమ ముగ్గులోకి దించి చివరకు కాదు పొమ్మన్నాడు.. మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడు ఓ పోలీస్ కానిస్టేబుల్. ఇది తెలిసిన ప్రేమించిన యువతి.. ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరానికి దిగింది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురంలో చోటుచేసుకుంది. లక్ష్మాపురం గ్రామానికి చెందిన మల్లెపాక నాగరాజు . హైదరాబాద్ అంబర్ పేట లో పోలీస్ కానిస్టేబుల్ గా పని చేస్తున్నాడు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సుంకరి తిరుమలను నువ్వు లేకుంటే బ్రతకలేని చెప్పి.. ప్రేమలోకి దించినట్లు బాధితురాలు అంటుంది. మనం ఇద్దరం పెళ్లి చేసుకుందామని యువతి అనడంతో.. పెళ్లికి ఇప్పుడెందుకు తొందర.. నేను ఉద్యోగం ఇప్పిస్తా.. కొన్ని డబ్బులు ఖర్చయితాయని చెప్పి.. యువతి దగ్గరి నుంచి డబ్బులు సైతం తీసుకున్నాడట. తీరా నాగరాజు వేరొక యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడని తెలిసి.. ప్రియుడి ఇంటికి చేరుకోగా ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో.. గ్రామస్తుల సహకారంతో ఇంటి ఎదుట మౌన పోరాటం చేస్తోంది. సదరు యువతి న్యాయం చేయాలని బాధితురాలు అంటుంది.

# రేషన్ కార్డుల పంపిణీనికి అధికారులు చర్యలు

✍ జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 20:




తెలంగాణలో రేషన్ కార్డుల పంపిణీనికి అధికారులు చర్యలు చేపట్టారు. ఒకట్రెండు రోజుల్లో కీలక నిర్ణయం కూడా రానుంది. ఇప్పటికే కార్డు ఎలా ఉండాలనే విషయంపై ప్రభుత్వం ఓ క్లారిటీకి వచ్చినట్టు సమాచారం. డిజైన్‌ను ఓకే చేశారని టాక్ నడుస్తోంది. బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నట్టు ప్రధానమంత్రి ఫొటో మాత్రం పెట్టలేదని సమాచారం. చివరి నిమిషంలో ఏదైనా నిర్ణయం తీసుకుంటే తప్ప ప్రస్తుతానికి మాత్రం మోదీ ఫొటో లేకుండా కేవలం రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలు మాత్రమే ఉన్నట్టు తెలుస్తోంది. దీనిపై బీజేపీ నేతలు ఎలా ఫైట్ చేస్తారో అన్న ఆసక్తి నెలకొంది. కార్డును కూడా చాలా భిన్నంగా డిజైన్ చేసినట్టు చెబుతున్నారు. గతంలో చేసినట్టు పెద్దగా చేయకుండా చిన్న ఏటీఎం కార్డులా డిజైన్ చేశారని అంటున్నారు. అందులోనే అందరి పేర్లు వచ్చేలా అని వివరాలు ఉండేలా స్మార్ట్ కార్డు మాదిరిగా ఉంటుంది. దీనిపై ఓ క్యూఆర్ కోడ్ కూడా ఉంటుందని బోగట్టా. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. అందుకే లక్షల్లో జనం ఈ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. అందరికీ ఒకేసారి కార్డులు ఇవ్వాలంటే సమయం పడుతుంది. స్మార్ట్ కార్డులు అయితే త్వరగా ఇవ్వొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతోపాటు ఈ రేషన్ కార్డు వినియోగించుకొని మోసాలు చేసే వారికి చెక్ పెట్టాలని చూస్తోంది. నకిలీ బెడద లేకుండా, పక్కదారి పట్టకుండా తప్పు జరగకుండా ఈ స్మార్ట్ యూజ్ అవుతుందని అంచనా వేస్తోంది. వీటన్నింటికీ తోడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కీలక ముందడుగు వేశామని కూడా చెబుతోంది. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఆయా జిల్లాల్లో కాకుండా కోడ్ లేని జిల్లాల్లో పంపిణీనికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతానికి తెలంగాణలో కోడ్ లేని జిల్లాలు మూడే ఉన్నాయి. ఉమ్మడి హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమలులో లేదు. అందుకే ఆ జిల్లాల్లో రేషన్ కార్డుల పంపిణీకి అధికారులు సిద్ధమవుతున్నారు. మొదటి విడతలో ఒక్కో జిల్లాకు లక్ష కార్డులు పంపిణీ చేయబోతున్నారు. ఈ మేరకు ప్రింటింగ్ పనుల్లో అధికారులు బిజీగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మూడు జిల్లాలు అయ్యేసరికి ఎన్నికల కోడ్ తొలగిపోతుందని ఆ తర్వాత మిగతా రాష్ట్రమంతటా కార్డులు పంపిణీ ముమ్మరం చేస్తామని చెబుతున్నారు. రేషన్ కార్డుల అప్లికేషన్లు, రద్దీ, పంపిణీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పౌరసరఫరాల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామసభలు, మీ సేవా కేంద్రాలు, కుల గణన ద్వారా వచ్చిన దరఖాస్తులను వీలైనంత త్వరగా ప్రోసెస్ చేయాలని చెప్పారు. ఎక్కడా డూప్లికేషన్‌కు అవకాశం లేకుండా జాప్యం జరగకుండా జాగ్రత్త పడాలన్నారు. అదే టైంలో అర్హులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వాళ్లు మరోసారి అప్లై చేయకుండా అవగాహన కల్పించాలని చెప్పారు.

**జిల్లాకు లక్ష చొప్పున పంపిణీకి సిద్ధం**

తెలంగాణలో త్వరలోనే రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ మొదలు కానుంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పంపిణీ చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కొత్త కార్డులు ఇచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ముందుగా జిల్లాకు లక్ష కార్డులు చొప్పున పంపిణీ చేయనున్నారు. కొత్తగా రూపొందించి రేషన్ కార్డులు ఏటీఎం కార్డు మాదిరిగా ఉండబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. రేవంత్ రెడ్డి ఫొటోతో ఈ కార్డులు వస్తాయని అంటున్నారు. ఈ కార్డులు చాలా స్మార్‌ట్‌గా ఉంటుందని దానిపై ఓ క్యూఆర్ కోడ్ కూడా ముద్రిస్తారు. ఈ క్యూఆర్ కోడ్ వల్ల ఆ కార్డు వివరాలు వెంటనే తెలుసుకునే వీలుంటుందని అంటున్నారు. ఏటీఎం కార్డులా ఉంటే క్యారీ చేయడం సులభం అవుతుందని చెబుతున్నారు.

జేబులో పెట్టుకొని క్యారీ చేయడానికి వీలు అవుతుందని వెల్లడించారు. త్వరగా చినిగిపోదని మన్నిక ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. ఆ కార్డు వివరాలు త్వరగా తెలుసుకునేందుకు దానిపై క్యూఆర్ కోడ్ కలిగి ఉంటుమంది. ఈ కార్డులో ఎడమ వైపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటో ఉంటుంది. కుడివైపున పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటో ఉంటుంది. మధ్యలో తెలంగాణకు చెందిన లోగో ఉంటుంది. ఇందులో ముందు వైపు కుటుంబ సభ్యులు వివరాలు ఉంటాయి. వారి పేర్లు, వయసు, పుట్టిన తేదీలు ఉంటాయి. అంతేకాకుండా దాని వెనుకాల లబ్ధిదారుడి పేరు చిరునామా, రేషన్ దుకాణం వివరాలు కూడా ముద్రిస్తారు. డీలర్ కాంటాక్ట్ నెంబర్, రేషన్ షాపు సమయాన్ని ముద్రిస్తారు. దీన్ని బయోమెట్రిక్‌తో అనుసంధానించనున్నారు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు అంశంపై రివ్యూ చేశారు. గతంలో చాలా వేదికపై దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇస్తే ఇంకా ఎందుకు మీ సేవ కేంద్రాల వద్ద జనం ఎగబడుతున్నారని అధికారులను ప్రశ్నించారు. అప్లై చేసిన వాళ్లే పదే పదే చేస్తున్నారని అందుకే మీ సేవ కేంద్రాల వద్ద పరిస్థితి గందరగోళంగా ఉందని తెలిపారు.మీ సేవ కేంద్రాల వద్ద రద్దీ తగ్గించి ఇప్పటికే ఎంపిక చేసిన లబ్ధిదారులకు కార్డుల పంపిణీ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాటిని తప్పించాలని సూచించారు. కోడ్ అమలులో లేని జిల్లాల్లో పంపిణీ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక పూర్తైనందున ఆయా గ్రామాలకి కూడా లిస్ట్‌లు వెళ్లిపోయాయి. ఆన్‌లైన్‌లో కూడా లిస్ట్‌లో పేర్లు చూసుకునే వెసులుబాటు కల్పించారు. ఒకసారి పంపిణీ ప్రక్రియ ప్రారంభమైతే... ఇంకా అర్హులు ఉంటే అప్లై చేసుకుంటారు. అప్పుడు ఇంత రద్దీ ఉండబోదని ప్రభుత్వం భావిస్తోంది.




# వారెవ్వా హైడ్రా..!

■ విమర్శల నుంచి ప్రసంశలవైపుగా పయనం!

✍ జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 20:

హైదరాబాద్‌లో దశాబ్దాల చరిత్ర కలిగిన చెరువులను ఆక్రమణ కోరల నుంచి రక్షించే మహా సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా యాక్షన్ మొదలైన తొలిరోజుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఎంతలా అంటే హైడ్రా హైస్పీడ్ యాక్షన్ ఏకంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవ్వడమే కాదు, ప్రతిపక్షాలకు పోరాట అస్త్రాలను ఇచ్చింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ నేతృత్వంలో మొదటి నుంచి వేసిన ప్రతీ అడుగూ వివాదమే అయింది. ప్రతీ కూల్చివేతలో రాజకీయ రాద్ధాంతమే జరిగింది. నాగార్జున ఎన్‌కన్వెషన్ మొదలు బడా బాబుల భవంతులు, పేరు మోసిన నిర్మాణాల వరకూ ఎవర్నీ వదల్లేదు హైడ్రా. మీడియా ఉతికి ఆరేసినా, ప్రతిపక్షాలు ఏకిపారేసినా.. డోన్ట్ కేర్ అంటూ హైస్పీడ్ బుల్డోజర్‌లా దూసుకెళ్లింది. హైడ్రాకు హైకోర్టు బ్రేక్‌లు వేసింది. సెలవురోజుల్లో కూల్చివేతలు ఎందుకంటూ నిలదీసింది. నలువైపుల నుంచి వచ్చిన విమర్శలు ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడి కారణంగా హైడ్రా స్పీడ్ తగ్గింది. వ్యూహం మారింది. ఇప్పుడు ఆచి తూచి అడుగులేస్తూ యాక్షన్‌లోకి దిగుతోంది. హైడ్రా కూల్చివేతల వల్ల ఎంతో మంది ఇళ్లు కోల్పోయారు. భారీ భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి. ఇంత జరుగుతున్నా హైడ్రా మాత్రం మా లక్ష్యం చెరువుల పునరుద్ధరణ, భావితరాల భవితవ్యం అంటూ చెప్పుకొస్తోంది. నేటికి అదే సంకల్పంతో ముందుకు సాగుతోంది. తాజాగా జరిగిన ఓ ఘటన హైడ్రా లక్ష్యం సరైనదే, విమర్శలను ఎదిరించిన చేసిన పనిలో న్యాయమైందే అని నిరూపించింది. బతుకమ్మ కుంట చెరువు హైడ్రా చర్యలను సమర్థించింది. అంబర్‌పేట మండలంలోని బాగ్ అంబర్ పేటలో ఉన్న బతుకమ్మ కుంట చెరువు దాదాపు ఎనభై శాతంపైగా ఆక్రమణకు గురైంది. 16 ఎకరాలు చెరువు కాస్తా 5 ఎకరాలకు వచ్చింది. అది కూడా పూర్తిగా ముళ్లకంచెలతో నిండిపోయి. దీన్ని కూడా కబ్జాదారులు హస్తగతం చేసేందుకు సిద్ధమయ్యారు. ఇంతలో స్థానికులు సమస్యను హైడ్రాకు చేరవేశారు. మా బతుకమ్మ కుంటను బతికించండి అంటూ వేడుకున్నారు. రంగంలోకి దిగిన హైడ్రా బుల్డోజర్‌లు ఈసారి చెరువు ఆక్రమించి ప్రాంతాన్ని వదిలేసి మిగతా ప్రాంతంలో ముళ్లకంచెలు తొలిగించేందుకు రెడీ అయింది. అలా బుల్డోజర్లు భూమిని తాకగానే గంగమ్మ ఉబికి వచ్చింది. ఇన్నాళ్లు నన్ను మింగిన ఆక్రమణలు, కబ్జా తిమింగలాల నుంచి రక్షించడానికే వచ్చావా హైడ్రా అంటూ ఆనందంతో పరవళ్లు తొక్కింది. ఇక్కడ చెరువు లేదు అన్నవాళ్ల నోళ్లు మూయించేలా బతుకమ్మకుంటలో దాగిన నిజం వెలుగులోకి వచ్చింది. తొలిరోజుల్లో హైడ్రా అయితే చెరువు ఆక్రమించి కట్టిన ఇళ్లు కూల్చివేసి 16 ఎకరాల చెరువును వెలుగులోకి తెచ్చేది కానీ మారిన హైడ్రా అలాంటి సాహసం చేయలేదు. మిగలిన 5 ఎకరాలు బాగుచేసి చెరువును సుందరీకరణ చేసే పనిలో నిమగ్నమైంది. ఈ బతుకమ్మ కుంట చెరువు వద్ద ఉబికి వచ్చిన నీరు అనేక ప్రశ్నలకు సమధానం మాత్రమే కాదు... హైడ్రాను తిట్టిపోస్తున్న గొంతుకులకు ఆనకట్ట కట్టింది. హైడ్రా అన్ని చెరువులను రక్షిస్తే, పాతాళంలో దాగిన భూగర్భ జలాలు పైకి ఉబికి కుంటలు, చెరుల కొత్త జీవం పోసుకుంటే ఓసారి ఊహించండి. భారీ వర్షాలకు ముంపు అనే మాట కనుచూపుమేరలో వినపడుదు. తాగునీటి సమస్యకు సైతం పరిష్కారం చూపడమేకాదు, భావి తరాలకు బంగారు భవిష్యత్ ఇవ్వొచ్చు. ఇదే కదా హైడ్రా చెప్పింది అని కొందరు అభిప్రాయపడుతున్నారు. అదేకదా ఇప్పుడు బతుకమ్మ కుంటతో రుజువైందని అంటున్నారు. అందుకే విమర్శించిన గొంతులు సైతం ఇప్పుడు వారెవ్వా హైడ్రా అంటున్నాయి.



# భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటు అన్యాయమే

■ డొనాల్డ్ ట్రంప్

✍ జయభేరి, వాషింటోన్ ఫిబ్రవరి 20:

అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రికల్ వాహనాల తయారీ కంపెనీ టెస్లా (Tesla) భారత్ మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్‌లోకి టెస్లా ప్రవేశించడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ మేరకు మస్క్ నిర్ణయాన్ని ఆయన వ్యతిరేకిస్తూ.. ఇది అన్యాయమే అంటూ వ్యాఖ్యానించారు. ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టెస్లా బాస్ ఎలాన్ మస్క్ తో సమావేశమైన రోజుల వ్యవధిలోనే టెస్లా సంస్థ భారత్‌లో ఉద్యోగ నియామకాలు చేపట్టింది. దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబై నగరాల్లో రెండు షోరూమ్‌లు ఏర్పాటు చేసేందుకు కూడా ప్రయత్నాలు మొదలు పెట్టింది. కాగా, ఎలాన్ మస్క్‌తో కలిసి ట్రంప్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఈ ప్రపంచంలోని ప్రతీ దేశం తమను వాడుకోవాలని ప్రయత్నిస్తోందని వ్యాఖ్యానించారు. సుంకాలతో లబ్ధి పొందాలని చూస్తున్నారని తెలిపారు. ఇప్పుడు మస్క్ భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి రెడీ అవుతున్నారని.. ఆయన వరకు అది మంచి విషయమే కావొచ్చన్నారు. కానీ, అమెరికా పరంగా చూస్తే మస్క్ నిర్ణయం చాలా అన్యాయమే అవుతుందని వ్యాఖ్యానించారు. మస్క్ ముందే ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం.ఇక ఇదే ఇంటర్వ్యూలో గత వారం ప్రధాని మోదీతో భేటీ విషయాన్ని ట్రంప్ ప్రస్తావించారు. ఈ మీటింగ్‌లో విద్యుత్ కార్లపై అధిక పన్నుల విషయాన్ని మోదీ తన వద్ద ప్రస్తావించినట్లు ట్రంప్ చెప్పారు. ట్యాక్సుల సమస్యను పరిష్కరించుకోవడంతో పాటు వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి ఇరు దేశాలు కలిసి పని చేసేలా నిర్ణయించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు.

# 22 లక్షలకే టెస్లా కార్




✍ జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:

దేశంలోని రెండు ప్రధాన నగరాల్లో ఇప్పటికే రిటైల్ అవుట్ లెట్ల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న టెస్లా.. అక్కడి నుంచి అమ్మకాలను జరుపనుంది. ఏప్రిల్ నెలలో టెస్లా కంపెనీ భారత్ లో తన మొదటి షోరూమ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అప్పుడే దాని తొలి ఎలక్ట్రిక్ కారు భారత్ లోకి రానున్నట్లు సమాచారం. అసలు టెస్లా కారు అమెరికాలో ఎందుకు ఇంత ఫేమస్ అయిందో చూద్దాం. భారత ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు వెళ్లి వచ్చారు. ఆ సమయంలో ఆయన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ లతో భేటీ అయ్యారు. దీంతో భారత్ లోకి టెస్లా ఎంట్రీ ఖాయం అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే దేశంలోని వివిధ విభాగాల్లో ఆ కంపెనీలో పని చేసేందుకు ఉద్యోగుల కోసం టెస్లా అన్వేషణ మొదలు పెట్టింది. అందుకు ఉద్యోగ ప్రకటనలను కూడా చేసింది. ప్రస్తుతం టెస్లా ఎప్పుడెప్పుడు భారత్ లోకి అడుగు పెడుతుందా అని చాలా మంది ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ నెల నుంచి కార్ల ప్రియులకు టెస్లా కార్లు అందుబాటులో ఉంటాయని కంపెనీ ప్రకటించింది. దేశంలోని రెండు ప్రధాన నగరాల్లో ఇప్పటికే రిటైల్ అవుట్ లెట్ల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న టెస్లా.. అక్కడి నుంచి అమ్మకాలను జరుపనుంది. ఏప్రిల్ నెలలో టెస్లా కంపెనీ భారత్ లో తన మొదటి షోరూమ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అప్పుడే దాని తొలి ఎలక్ట్రిక్ కారు భారత్ లోకి రానున్నట్లు సమాచారం. అసలు టెస్లా కారు అమెరికాలో ఎందుకు ఇంత ఫేమస్ అయిందో చూద్దాం.టెస్లా కంపెనీ తన కార్ల ఆవిష్కరణ,



అద్భుతమైన పనితీరు, పర్యావరణానికి హాని తలపెట్టకుండా ఉండడం, అత్యాధునిక డిజైన్, ఫీచర్ల కారణంగా అమెరికాలో ప్రజాదరణ పొందింది. దాంతో పాటు అక్కడి ప్రభుత్వం అందజేస్తున్నప్రోత్సాహకాలు, విస్తృతమైన సూపర్ చార్జర్ నెట్‌వర్క్ ల కారణంగా టెస్లా కార్లు కొనుగోలుదారులను ఆకర్షించాయి. కంపెనీ యజమాని అయిన ఎలోన్ మస్క్ తరచూ సోషల్ మీడియా ద్వారా టెస్లా కంపెనీ కార్ల గురించి ఇన్ఫర్మేషన్ ఇస్తూనే ఉంటాడు. దీంతో జనాల్లో ఎప్పుడూ ఈ కారు గురించిన చర్చలు నడుస్తూనే ఉంటాయి.వాస్తానికి కొన్నేళ్లుగా భారత్ మార్కెట్లో తమ వాహనాలను అమ్మాలని టెస్లా చూస్తుంది. ఎట్టకేలను కంపెనీ నిరీక్షణకు తెరపడింది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ నుంచి దేశంలో టెస్లా కార్లు అందుబాటులోకి రాబోతున్నాయి. అయితే.. ప్రస్తుతానికి దేశీయంగా ఉత్పత్తి ప్లాంట్లను నిర్మించడం, ఇక్కడే ఉపాధి అవకాశాలను పెంచడం వంటి కండీషన్లను పక్కనపెట్టి.. బెర్లిన్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయిన వాహనాలను దేశంలో కంపెనీ విక్రయించనుంది. ఇందుకోసం ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబైలలో షోరూంలను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ముంబైలోని బీకేసీ బిజినెస్ డిస్ట్రిక్ట్, ఢిల్లీలోని ఏరోసిటీలో షోరూమ్ లను ఏర్పాటు చేయనుంది టెస్లాటెస్లా తన కార్ల కోసం చాలా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వాడుతుంది. ఈ కార్లు ఒక్క సారి ఫుల్ చార్జ్ చేస్తే ఎక్కువ దూరం ప్రయాణించగలవు. ఎలక్ట్రిక్ కార్లు కావడంతో పర్యావరణానికి కూడా హాని కలిగించవు. దీంతో పాటు కంపెనీ లాంగ్‌రేంజ్ బ్యాటరీలు, సూపర్ చార్జర్ నెట్‌వర్క్‌లు, డ్రైవర్ ఫ్రెండ్లీ సిస్టమ్ ఏర్పాటు చేసింది. ఇవన్నీ ఉండడం వల్లే టెస్లా కార్లకు అంత క్రేజ్ ఏర్పడింది. సాధారణంగా భారత్ లో జనాభా ఎక్కువ అన్న సంగతి తెలిసిందే. అందుకే ఇతర దేశాలతో పోలిస్తే ఇక్కడ మార్కెట్ విస్తృతంగా ఉంటుంది. పైగా ఇక్కడ మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉంటారు. అలాంటి వారిని టార్గెట్‌గా తీసుకుని టెస్లా తన కార్లను ఇక్కడ ప్రవేశపెట్టాలని భావిస్తోంది. అందుకే వారందరికీ అందుబాటు ధరల్లో ఉండే విధంగా కేవలం రూ.22లక్షలకే టెస్లా కార్లను అందించాలని కంపెనీ ప్రణాళికలను రచిస్తుంది. ఇంకా అంత కంటే తక్కువ ధరకైనా ఇచ్చి మార్కెట్లో తన సత్తా చాటాలని భావిస్తుంది. అదే నిజం అయితే ప్రస్తుతం మార్కెట్ ను ఏలుతున్న కంపెనీలు తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సిందే.

# తెరపైకి బుక్ ట్రెండ్స్



✍ జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 20:

ఏపీలో రెడ్ బుక్, తెలంగాణలో పింక్ బుక్, ఇప్పుడు కాషాయ బుక్.. తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా పొలిటికల్ బుక్స్ ట్రెండ్..ఉండేది ఐదేళ్లే అన్నారు ఈటల రాజేందర్. తాము కాషాయ బుక్ ను మెయింటేన్ చేస్తున్నామని, తమను ఇబ్బంది పెడుతున్న వారికి కచ్చితంగా తగిన పరిణామాలు ఉంటాయని ఈటల హెచ్చరించారు.టీడీపీ నేత నారా లోకేశ్ రెడ్ బుక్ తో ఏపీలో మొదలైన ఈ అపోజిషన్ బుక్ ట్రెండ్.. ఇప్పుడు తెలంగాణలో ఎంట్రీ ఇచ్చింది. పింక్ బుక్ రెడీ చేస్తామని ఇటీవలే కవిత ప్రకటన చేశారు. తాజాగా బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్.. కాషాయ బుక్ ను తెరపైకి తెచ్చారు. తాము కాషాయ బుక్ ను మెయింటేన్ చేస్తున్నామని, తమను ఇబ్బంది పెడుతున్న వారికి కచ్చితంగా తగిన పరిణామాలు ఉంటాయని ఈటల హెచ్చరించారు.ప్రభుత్వాలు ఉండేది ఐదేళ్లే అన్నారు ఈటల రాజేందర్. అయితే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఉండేది 35 ఏళ్లు అని ఈటల చెప్పారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్లో ఎంతోమంది ఉద్దండులను తాము చూశామన్నారు. ఐఏఎస్‌లు బానిసల్లా పని చేయొద్దని, గతంలో అలా పని చేసిన వారు జైలు పాలయ్యారని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని నడిపే నాయకుడికి అనుగుణంగా పనితీరు ఉంటుందని, సీఎంతో పాటు వారి బంధు మిత్రుల ఒత్తిడికి తలొగ్గదని ఆయన సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ జిల్లాలో ఈటల పర్యటించారు. మీడియాతో మాట్లాడిన ఈటల.. ఐఏఎస్, ఐపీఎస్ లను ఉద్దేశించి వార్నింగ్ ఇచ్చారు. అధికారులు చట్ట ప్రకారం నడుచుకోవాలని సూచించారు. బాసుల ఆదేశాలు పాటించడం కాకుండా నిబంధనలకు లోబడి పని చేయాలన్నారు.లేదంటే శ్రీలక్ష్మి సహా కొందరు అధికారులకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. మేము కూడా ఆరెంజ్ బుక్ మెయింటేన్ చేస్తున్నామన్నారు. ఆ బుక్‌లో అందరి పేర్లు రాసుకుంటున్నామన్న ఈటల.. సమయం వచ్చినప్పుడు లెక్కలతో సహా బయటపెడతామని వార్నింగ్ ఇచ్చారు ఈటల. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని అన్నారు.అటు బీఆర్ఎస్ నేత కవిత సైతం పింక్ బుక్ అంటూ కలకలం రేపారు. తమ పార్టీ నేతలను, కార్యకర్తలను వేధిస్తున్నారని వదిలేది లేదన్నారు. తాము అధికారంలోకి రాగానే వడ్డీతో సహా చెల్లిస్తామని అధికారులకు వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులు, సీఎం రేవంత్ రెడ్డి అరాచకాలను పింక్ బుక్ లో నోటు చేస్తున్నామన్నారు కవిత. వచ్చేది తమ ప్రభుత్వమే అన్న కవిత.. చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడిన నేతలు, అధికారులకు బుద్ధి చెబుతామని వార్నింగ్ ఇచ్చారు కవిత.

# ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్.. షూటింగ్ షురూ..!

అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. NTRNeel అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాను పుష్ప 2తో సూపర్ హిట్ అందుకున్న మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. రుక్మిణి వసంత్ కథానాయికగా నటించబోతున్నట్లు సమాచారం. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అటు అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే మూవీ షూటింగ్‌కి సంబంధించి అప్‌డేట్ ఒకటి మేకర్స్ పంచుకున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ నేటినుంచి ప్రారంభం అయినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా షూటింగ్‌లో ప్రశాంత్ నీల్ యాక్షన్ ఎపిసోడ్ తెరకెక్కిస్తున్నప్పుడు తీసిన ఫొటోను చిత్రబృందం పంచుకుంది. ఈ ఫొటో రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతున్న ఈ భారీ యాక్షన్ ఎపిసోడ్‌లో దాదాపు 1000 మందికి పైగా జూనియర్ ఆర్టిస్టులు పాల్గొన్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ షెడ్యూల్‌లో ఎన్టీఆర్ పాల్గొనడం లేదు.






# ఆ కోరిక నెరవేరలేదంటున్న హనీరోజ్

హనీ రోజ్.. ఒకే ఒక్క సినిమాతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది . హనీరోజ్.. తెలుగులో ఈ అమ్మడు ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్ళ హాట్ ఫేవరెట్ అయ్యిపోయింది. మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తెలుగులో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. నట సింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన వీర సింహారెడ్డి సినిమాతో తెలుగు ప్రేక్షకులను మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. వీరసింహారెడ్డి సినిమాలో రెండు డిఫరెట్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించి ఆకట్టుకుంది ఈ చిన్నది. బాలకృష్ణ తల్లిగా, భార్యగా నటించి మెప్పించింది. అలాగే ఈ అమ్మడు అందంతోనే కాదు నటన పరంగాను మంచి మార్కులు తెచ్చుకుంది. అయితే ఈ సినిమా తర్వాత హనీ రోజ్ సినిమాలు చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. అయితే హనీరోజ్ నుంచి సినిమా కోసం అభిమానులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. చాలా రోజుల తర్వాత ఓ సినిమాను అనౌన్స్ చేసింది ఈ హాట్ బ్యూటీ. హనీ రోజ్ ప్రధాన పాత్రలో ఓ సినిమా తెరకెక్కుతోంది. రాచెల్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ ముద్దుగుమ్మ. ఇదిలా ఉం ట్ తాజాగా హానిరోజ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. 20ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నానని అయినా కూడా తనకు ఆశించిన స్థాయిలో పాత్రలు రాలేదు అని చెప్పుకొచ్చింది ఈబ్యూటీ. హానిరోజ్ మాట్లాడుతూ.. తాను ఇండస్ట్రీకి వచ్చి 20 సంవత్సరాలు అయిందని, తన హృదయానికి దగ్గరగా ఉండే పాత్ర ఇంకా రాలేదని తెలిపింది హానిరోజ్. తన మొదటి సినిమా పెద్దగా విజయం సాధించకపోవడంతో మలయాళ సినిమాలో చాలా సమస్యలను ఎదుర్కొన్నానని కూడా తెలిపింది. అలాగే ఆమె మాట్లాడుతూ.. తాను నటించిన చిత్రాల కంటే షాపింగ్ మాల్స్ ఓపినింగ్స్ లో పాల్గొనడం ద్వారానే ఎక్కువ ప్రసిద్ధి చెందానని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ బ్యూటీ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# 29 ఏళ్లకే కోట్ల ఆస్తులు..

బాలీవుడ్ సినీ ప్రియులకు ఆమె సుపరిచితమే. చిన్న వయసులోనే అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. 29 ఏళ్ల వయసులోనే కోట్లాది విలువైన ఆస్తులు సంపాదించింది. ఇక ఇప్పుడు యాక్టింగ్ మానేసి ప్లాస్టిక్ సర్జన్ కావాలనుకుంటుంది. ఇంతకీ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.. ? తనే వృషిక మెహతా. ఫిబ్రవరి 18, 1994న అహ్మదాబాద్‌లో జన్మించిన ఈ బ్యూటీకి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. గుజరాతీ కుటుంబంలో జన్మించిన వృషికకు కొన్ని పరిమితులు ఉన్నాయి. కానీ ఆమె కలలకు తల్లిదండ్రులు ఎప్పుడూ అడ్డు చెప్పలేదు. ఒక టీవీ షో తన ప్రపంచాన్ని మారుస్తుందని ఆమె ఎప్పుడూ ఊహించలేదు. మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ "నా మొదటి అవార్డు అందుకున్న రోజు నాకు ఇప్పటికీ గుర్తుంది. ఒక కళాకారుడికి లభించే ప్రేమ, గుర్తింపు చాలా గొప్ప విషయం" అని చెప్పింది. ఆమె కాలేజీలో ఉండగానే 'దిల్ దోస్తీ డాన్స్' షో కోసం ఆడిషన్‌కు వెళ్ళింది. ఈ షో ఆమె జీవితాన్ని మలుపు తిప్పింది. ఆడిషన్ తర్వాత ఆమె సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 'దిల్ దోస్తీ డాన్స్', 'యే తేరీ గలియన్', 'సత్రంగి ససురల్', 'సత్య ఆయి తమన్నా' వంటి అనేక సీరియల్స్‌లో పనిచేసింది. కానీ 'దిల్ దోస్తీ డాన్స్'లో షారన్ పాత్ర ఇప్పటికీ ఆడియన్స్ మనసులలో నిలిచిపోయింది. 'యే తేరీ గలియన్'లో పాఖి పాత్రకు ఆమె నిజమైన గుర్తింపు పొందింది. 2023లో వృషిక తన చిరకాల ప్రియుడు సౌరభ్ ఘేడియాను వివాహం చేసుకుంది. ఈ జంట ఇప్పుడు కెనడాలో స్థిరపడ్డారు. నటన మానేసిన తర్వాత, వృషిక ఇప్పుడు వ్లాగింగ్ చేస్తోంది. ఆ వ్లాగ్‌లో, ఆమె ప్రజలకు సహాయం చేయడానికి విజయవంతమైన ప్లాస్టిక్ సర్జన్ కావాలని కోరుకుంటున్నట్లు చెప్పింది.





# విమానంలో పెళ్లిరోజుని సెలబ్రేట్ చేసుకున్న మెగాస్టార్ చిరంజీవి.!

అగ్ర నటుడు, పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి తన పెళ్లి రోజును అత్యంత సన్నిహితుల మధ్య విమానంలో జరుపుకున్నాడు. ఇక ఈ వేడుకలలో అక్కినేని నాగార్జునతో పాటు అతడి భార్య అమల తదితరులు ఉన్నారు. అయితే ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు చిరంజీవి. దుబాయ్ వెళ్లే క్రమంలో నా పెళ్లి రోజుని అత్యంత సన్నిహితుల మధ్య విమానంలో జరుపుకున్నాను. సురేఖ లాంటి జీవిత భాగస్వామి దొరకడం చాలా అదృష్టంగా భావిస్తున్నా. ఆమె నా బలం, నా యాంకర్ కూడా. ప్రపంచంలోని అద్భుతమైన నాకు తెలియని విషయాలను నావిగేట్ చేయడానికి నాకు ఎల్లప్పుడు సహాయం చేస్తుంది. తాను నా పక్కన ఉంటే ఒక కంఫర్ట్‌తో పాటు మోటివేషన్ కూడా వస్తుంది. సురేఖ నాకు ఎంత ముఖ్యమో తెలియజేయడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నాను!. ఈ సందర్భంగా నా సోల్‌మేట్ సురేఖకు ధన్యవాదాలు. నీ పట్ల నాకున్న ప్రేమ, అభిమానాన్ని వ్యక్తపరచడానికి ఇలాంటి సందర్భాలు ఇంకా చాలా ఉన్నాయి. మరీ ముఖ్యంగా శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు, అభిమానులు, కుటుంబ సభ్యులు, నా శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు అంటూ చిరు రాసుకోచ్చాడు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com